కొత్తగూడెం గణేశ్ టెంపుల్‌లో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు

జూలూరుపాడు : గుండెపుడిలోని భక్తాంజనేయస్వామి ఆలయంలో..

టేకులపల్లి : శివాలయంలో పూజలు

ఇళ్లలో షడ్రుచులు.. గుళ్లలో శ్రవణాలు

● జిల్లావ్యాప్తంగా శ్రీక్రోధి నామ సంవత్సర వేడుకలు ● కిటకిటలాడిన ఆలయాలు ● వేకువజామునే 'ఉగాది' పూజలు

భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా ప్రజలందరూ శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలను మంగళవారం పండువలా నిర్వహించారు. తెలుగువారి తొలి పండుగగా భావించే ఈ ఉగాదిని ప్రజలు కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఉగాది పండుగ సందర్భంగా తొలుత అందరూ తలంటు స్నానాలు ఆచరించి తమ ఇళ్లలోనే ప్రత్యేక పూజలు చేశారు. మామిడి తోరణాలతో ఇళ్లను తీర్చిదిద్దారు. పూజల అనంతరం షడ్రుచుల ఉగాది పచ్చళ్లను ఆస్వాదించారు. తరువాత సమీపంలోని ఆలయాలకూ కూడా వెళ్లి అక్కడి దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ ఏడాదంతా తమతో పాటు సమస్త ప్రజలు కూడా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, పాడి పంటలు సమృద్ధిగా ఉండాలని, వర్షాలు సకాలంలో కురిసి సమస్త మానవాళికి మంచి జరగాలని మొక్కుకున్నారు. కాగా, సాయంత్రం వేళ అన్ని ఆలయాల్లోనూ అర్చకులు, పురోహితులు ఈ ఏడాది పంచాంగ శ్రవణాలు వినిపించారు. దీంతో ఉదయం ప్రత్యేక పూజలు, సాయంత్ర పంచాంగ శ్రవణాలతో ఆలయాలు కిటకిటలాడాయి. కొత్తగూడెం శ్రీ విజయవిఘ్నేశ్వర స్వామి దేవాలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయ ముఖ్య అర్చకుడు కొడమంచిలి రాధాకృష్ణశర్మ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం చదివి వినిపించారు. అనంతరం ఆలయ ఈవో భర్త బానోత్ వెంగళరావు రచించిన 'శివ సంకల్పం' పుస్తకాన్ని భక్తులకు పంపిణీ చేశారు.

– నమస్తే తెలంగాణ నెట్‌వర్క్

పినపాక: రామాలయంలో పంచాంగ శ్రవణం

చర్ల: ముత్యాలమ్మ గుడి వద్ద పూజలు చేస్తున్న భక్తులు

అశ్వారావుపేట రూరల్ : గుబ్బలమంగమ్మ ఆలయంలో..

దుమ్ముగూడెం: ముత్యాలమ్మ ఆలయం వద్ద..

చంద్రరాజేశ్వరరావు చిరస్మణీయుడు: కూనంనేని

కొత్తగూడెం అర్బన్, ఏప్రిల్ 9: దేశవ్యాప్తంగా భూ పోరాటాలకు శ్రీకారం చుట్టి నిరుపేద కుటుంబాలకు జీవనోపాధి కల్పించిన చంద్ర రాజేశ్వరరావు (సీఆర్) ఎప్పటికీ చిరస్మరణీయుడని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సీపీఐ అగ్రనాయకుడు, జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి చంద్ర రాజేశ్వరరావు వర్ధంతి సందర్భంగా స్థానిక సీపీఐ జిల్లా కార్యాలయమైన శేషగిరిభవన్‌లో మంగళవారం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. సీపీఐ నాయకులు సాబీర్‌పాషా, సలిగంటి శ్రీనివాస్, వీరస్వామి, రత్నకుమారి, లింగయ్య పాల్గొన్నారు.

పాల్వంచలో ఇఫ్తార్ విందు

పాల్వంచ, ఏప్రిల్ 9: పట్టణంలోని జుమ్మా మసీదులో మంగళవారం ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హాజరై ముస్లింలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

సీఆర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కూనంనేని

ఎమ్మెల్యేకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

రామవరం, ఏప్రిల్ 9: కొత్తగూడెంలోని శేషగిరిభవన్‌లో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును మాదిగ సంక్షేమ సంఘం నాయకులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛాలు, శాలువాలతో సన్మానించారు. సంఘం నాయకులు కొయ్యడ వెంకన్న, సామర్ల సమ్మయ్య, బరిగెల భూపేశ్, మాతంగి లింగయ్య, మాటేటి గోపాల్, బొంకూరి పోశం, ఇండిగపల్లి శంకర్, జంగం కృష్ణ, అన్నం లక్ష్మీనారాయణ, అన్నవరం తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేనిని సన్మానిస్తున్న నాయకులు

సింగరేణి డైరెక్టర్ చాంబర్‌లో 'ఉగాది' పూజలు

కొత్తగూడెం సింగరేణి, ఏప్రిల్ 9: శ్రీక్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా సింగరేణి సంస్థ డైరెక్టర్ (ఈఅండ్ఎం) డీ.సత్యనారాయణరావు ఆయన ఛాంబర్‌లో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ.. క్రోధి నామ సంవత్సరం అందరికీ ఆయురారోగ్యాలను, సుఖసంతోషాలను అందించాలని ఆకాంక్షించారు. అలాగే, 2023-24 ఆర్థిక సంవత్సరం లాగానే 2024-25 ఆర్థిక సంవత్సరంలో కూడా ఉత్పత్తి, ఉత్పాదకతలో సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యం సాధించాలని కోరారు. రక్షణ సూత్రాలు పాటిస్తూ యంత్రాల సామర్థ్యాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకొని అందరూ సమష్టిగా కృషి చేయాలని విజ్ఞప్తిచేశారు. ఈ పూజల్లో జీఎంలు డీవీఎస్ సూర్యనారాయణరాజు, దామోదర్‌రావు, పిట్జర్లాండ్ జేసు రత్నం, నవీన్‌కుమార్, జానకీరాం తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి డైరెక్టర్‌కు పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్న అధికారులు

కనకదుర్గమ్మ ఆలయంలో ఉగాది పొంగళ్ల జాతర

సారపాక, ఏప్రిల్ 9 : సారపాకలోని గాంధీనగర్‌లోగల కనకదుర్గమ్మ ఆలయంలో ఉగాది సందర్భంగా పొంగళ్ల జాతరను నిర్వహించారు. మంగళవారం ఉగాది పర్వదినం కావడంతో అమ్మవారికి అర్చకులు, వేదపండితులు పూజలు నిర్వహించారు. ఉగాది పొంగళ్ల జాతర మహోత్సవంలో భాగంగా రెండోవ రోజు మంగళవారం మహిళలు అధికసంఖ్యలో పాల్గొని పొంగళ్లతో కూడిన బోనాలను అమ్మవారికి సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు ఆలయకమిటీ నిర్వాహకులు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకుడు వెల్ది శివసాయికుమార్ శర్మ, కమిటీ నిర్వాహకులు సిలివేరు శ్రీనివాసరావు, వీరాంజనేయులు, అజ్మీరా రాంజీ, నాగులవంచ రమేశ్, భూక్యా రమేశ్, కర్రి జగన్నాధరావు, పుష్ప, జయ, భక్తులు పాల్గొన్నారు.

సారపాక: అమ్మవారికి పొంగళ్లు సమర్పిస్తున్న భక్తులు

భక్తుల ఇళ్ల వద్దకే రాములోరి తలంబ్రాలు

భద్రాచలం, ఏప్రిల్ 9: ఈ నెల 17న భద్రాచలం సీతారామచంద్రస్వామివారి దేవస్థానం ఆధ్వర్యంలో జరిగే సీతారాముల కళ్యాణ తలంబ్రాలను రాష్ట్రంలోని ప్రతి గడపకు అందించాలనే లక్ష్యంతో ఆర్టీసీ లాజిస్టిక్స్, కార్గో ద్వారా నేరుగా అందించేందుకు ఆర్టీసీ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. రూ. 151లు చెల్లిస్తే స్వామివారి ముత్యాల తలంబ్రాలు నేరుగా ఇంటి వద్దే మనకు అందించనున్నారు. స్వామివారి తలంబ్రాలు కావాల్సిన వారు ఆర్టీసీ కార్గో సర్వీస్‌లో బుక్ చేసుకుంటే నేరుగా ఇంటికే తలంబ్రాలు అందజేస్తామని భద్రాచలం ఆర్టీసీ డీఎం రామారావు తెలిపారు. అదేవిధంగా ప్రతి ఆర్టీసీ బస్టాండ్‌లో స్వామివారి తలంబ్రాల కోసం ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రేగా జన్మదిన వేడుకలు

మణుగూరుటౌన్, ఏప్రిల్ 9 : బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు జన్మదిన వేడుకలను మంగళవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నాయకులు నిర్వహించారు. కేక్ కట్‌చేసి నాయకులకు, కార్యకర్తలకు పంపిణీ చేశారు. జడ్పీటీసీ పోశం నర్సింహారావు ఆధ్వర్యంలో నాయకులు రేగా కాంతారావుకు శాలువా కప్పి సన్మానించారు. అనంతరం రేగా జిల్లా ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ముత్యం బాబు, వెంకటయ్య, వల్లభనేని రమణ పాల్గొన్నారు.

రేగాను సన్మానిస్తున్న జడ్పీటీసీ పోశం

వైభవంగా ఎల్లమ్మ బోనాలు

ఆళ్లపల్లి, ఏప్రిల్ 9: ఉగాది పండుగను పురస్కరించుకొని రజకులు సంప్రదాయ పద్ధతిలో ఇంటి గుమ్మాలకు మామిడి, వేపాకు తోరణాలతో అలంకరించారు. మండలంలోని మర్కోడు గ్రామంలో గౌడ కులస్థుల ఆరాధ్య దైవమైన ఎల్లమ్మతల్లికి మహిళలు డప్పు వాయిద్యాల నడుమ, శివశక్తుల పూనకాలతో, బోనాలను ఊరేగింపుగా తీసుకువచ్చి ఎల్లమ్మతల్లికి నైవేద్యంగా సమర్పించారు. అనంతరం పోతురాజుకు మొక్కులు చెల్లించారు. కార్యక్రమంలో గ్రామస్తులు తాళ్లపల్లి వెంకన్న, యాసారపు బాబు, తాళ్లపల్లి సాయన్న, కృష్ణహారి, రమేశ్, నవీన్, రవి కుమార్, కోటేశ్.ఆరెళ్ల కనికేష్, శ్రావణ్, శేఖర్, సతీశ్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

18నుంచి అంకమ్మతల్లి తిరునాళ్లు

అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 9: మండల కేంద్రంలోని అంకమ్మతల్లి ఆలయంలో ఈనెల 18నుంచి 23వ తేదీ వరకు తిరునాళ్ల మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. మంగళవారం ఆలయంలో కమిటీ సభ్యులు తిరునాళ్ల మహోత్సవ వేడుకల కరపత్రాలను ఆవిష్కరించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి తిరునాళ్ల మహోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

బోనాలతో వస్తున్న శివసత్తులు, మహిళలు

పూరిల్లు దగ్ధం

మంటలను అదుపు చేస్తున్న గ్రామస్తులు

అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 9: ప్రమాదవశాత్తు పూరిల్లు కాలిబూడిదైన ఘటన మంగళవారం మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని ఆసుపాక కాలనీలో కట్టం రాముడు పూరిల్లు విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో కాలిబూడదైయింది. రాముడు ఉదయమే వ్యవసాయ కూలీ పనులకు వెళ్లగా ఇంటి వద్ద ఎవ్వరు లేని సమయంలో మంటలు వ్యాప్తించడంతో గ్రామ యువకులు మంటలను అదుపు చేశారు. అనంతరం అగ్నిమాపక సిబ్బంది వచ్చి పూర్తిగా మంటలను ఆర్పివేశారు. ఇంటిల్లో ఎవ్వరు లేకపోవటం వల్ల కట్టుబట్టలతో మిగిలారు. సుమారు లక్ష రూపాయాలు పైగా ఆస్తి నష్టం జరిగిందని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరాడు.

ఎస్కార్ట్ వాహనం ఢీకొని వ్యక్తికి గాయాలు

పాల్వంచ రూరల్, ఏప్రిల్ 9: ఎస్కార్ట్ వాహనం ఢీకొని ద్విచక్రవాహనంపై వెళ్తున్న వ్యక్తికి గాయాలైన ఘటన మండలంలోని నాగారం వద్ద ఈ నెల 6న చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. సత్తుపల్లి మండలం చెరుకుపల్లికి చెందిన కుంజా రామకృష్ణ ఈ నెల 6న తన ద్విచక్రవాహనంపై భద్రాచలం వెళ్తున్నాడు. ఈ సమయంలో భద్రాచలం నుంచి కొత్తగూడెం వస్తున్న పోలీస్ ఎస్కార్ట్ వాహనం నాగారం వద్ద కుంజా రామకృష్ణను ఢీకొట్టింది. దీంతో అతడికి తీవ్రగాయాలయ్యాయి. అతడి బంధువులు వచ్చి చికిత్స కోసం అతడిని ఆసుపత్రిలో చేర్పించారు. రామకృష్ణ సోదరుడు కే.కృష్ణ ఫిర్యాదు మేరకు పాల్వంచ రూరల్ పోలీసులు ఎస్కార్ట్ డ్రైవర్‌పై హమీద్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

సారపాక, ఏప్రిల్ 9: సారపాకలో నూతన విద్యుత్ లైన్ మరమ్మతుల కారణంగా బుధవారం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ గుర్రం ఉపేందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బస్టాండ్ సెంటర్ నుంచి కన్నయ్య హోటల్, లారీ యార్డు వరకు ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

పోగొట్టుకున్న మొబైల్ అప్పగింత

సెల్‌ఫోన్‌ను అప్పగిస్తున్న ఎస్సై కిన్నెర రాజశేఖర్

గుండాల, ఏప్రిల్ 9: పోగొట్టుకున్న సెల్ ఫోన్‌లను సీఈఐఆర్ పోర్టల్ టెక్నాలజి ఉపయోగించి బాధితులకు మంగళవారం పోలీసులు బాధితులు ఫిర్యాదు చేసిన మూడు రోజుల వ్యవధిలోనే సెల్‌ఫోన్లను పోలీస్ స్టేషన్‌కు తెప్పించి బాధితులకు అందజేశారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వెంకట్, రాంబాబు పాల్గొన్నారు.

వడదెబ్బ తో కూలీ మృతి

టేకులపల్లి, ఏప్రిల్ 9 : రోజు వారీ రోడ్డు నిర్మాణ పనులు నిర్వహించుకునే కూలీ వడదెబ్బతో మృతిచెందిన ఘటన మండలంలో లాక్యాతండాలో చోటు చేసుకున్నది. కుటుంబ సభ్యులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని బోడు పంచాయతీ పరిధి లాక్యాతండాకు చెందిన దరావత్ బాలాజీ(48) వారం రోజుల క్రితం ఖమ్మంలో రోడ్డు పనులకు కూలీగా వెళ్లాడు. రెండు రోజుల క్రితం సుజాతనగర్ మండలం మర్రితండాకు కూతురు ఇంటికి వెళ్లాడు. మంగళవారం ఉదయం మర్రితండాలో కూతురు ఇంటి వద్ద మృతిచెందాడు. మృతుడికి భార్య విజయ, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

గిరిజన గ్రామాల్లో చలివేంద్రాలు ప్రారంభం

ఖమ్మంపాడులో చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న పాస్టర్ స్టీఫెన్‌దొర

అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 9: యూటీఎం ఆధ్వర్యంలో మండలంలోని ఖమ్మంపాడు, జగన్నాధపురం గ్రామాల్లో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను పాస్టర్ స్టీఫెన్‌దొర మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో క్రైస్తవులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అశ్వారావుపేట, ఏప్రిల్ 9: పట్టణంలోని బస్టాండ్ సెంటర్లో కమ్మ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంగళవారం కమ్మ సంఘం మండల అధ్యక్షులు సంకురాత్రి సతీశ్ ప్రారంభించారు. కార్యక్రమంలో సంఘం బాధ్యులు మార్ని రామారావు, శ్రీనివాస్, తలసిల బాలకృష్ణ, ఈదర రామ్మోహన్, నాగేంద్ర, అల్లూరి వెంకట రామారావు పాల్గొన్నారు.

'నానమ్మ' ట్రస్టు ఆధ్వర్యంలో..

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న నానమ్మ ట్రస్టు బాధ్యులు

లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 9: మండల కేంద్రమైన లక్ష్మీదేవిపల్లిలో ప్రధాన రహదారి పక్కన నానమ్మ చారిటబుల్ ట్రస్టు బాధ్యులు మంగళవారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ట్రస్టు బాధ్యుడు గొల్లపూడి ప్రకాశ్‌రావు ఈ చలివేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. మానవ సేవనే మాధవ సేవగా భావిస్తున్న కృష్ణవేణి – త్రివేణి విద్యాసంస్థల బాధ్యులు ఇలాంటి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండడం గొప్ప విషయమని అన్నారు. ట్రస్టు బాధ్యులు గొల్లపూడి జగదీశ్, కాట్రగడ్డ మురళి, తాటి పద్మ, భూక్యా పద్మ, శేషాద్రి వినోద్, సురేశ్, వీరపనేని రామకృష్ణ, వై.శ్రీకాంత్, హనుమంతరావు, డాక్టర్ ఆనంద్, సలీం పాషా, రాజు, మోహిన్ తదితరులు పాల్గొన్నారు.

తునికాకు గిట్టుబాటు ధర చెల్లించాలి

బూర్గంపహాడ్, ఏప్రిల్ 9: ఏజెన్సీ ప్రాంతంలో రెండో పంటగా ఉన్న తునికాకు గిట్టుబాటు ధర కల్పించాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకుడు డీ పున్నంచంద్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ తునికాకు సేకరణలో ఆదివాసీలకు రక్షణ కల్పించాలని, సేకరణలో గాయపడినకి, మరణించిన వారికి వ్యాపారులు, ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 50 ఆకుల కట్టకు రూ.1.40లు ఇస్తున్నారని, వాటిని కనీసం రూ.5లకు పెంచాలని, ఆకుసేకరణలో మరణించిన వారికి రూ.5లక్షలు, గాయపడిన వారికి రూ.2లక్షలు చెల్లించాలనిపెండింగ్ బోనస్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

పేదలకు నిత్యావసర సరుకులు అందజేస్తున్న మసీద్ కమిటీ బాధ్యులు

చండ్రుగొండ, ఏప్రిల్ 9: రంజాన్ పండుగను పురస్కరించుకొని చండ్రుగొండలోని మసీద్‌లో సూఫీ మహమ్మద్ అబ్దుల్ హుస్సేన్ సాహెబ్ (నాయబ్ సాహెబ్) జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు పేదలకు దుస్తులు, నిత్యావసర సరుకులను మంగళవారం అందజేశారు. మసీద్ కమిటీ బాధ్యులు, గ్రామస్తులు, మత పెద్దలు పాల్గొన్నారు.

మణుగూరు ఏరియాలో సమస్యలు పరిష్కరించాలి

మణుగూరు ఏరియా జీఎం రామచందర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మణుగూరుటౌన్, ఏప్రిల్ 9: సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్‌టీయూసీ) నాయకులు సీ త్యాగరాజన్, ఎస్ గట్టయ్య ఏరియా జీఎం దుర్గం రామచందర్‌కు వినతిపత్రం అందజేశారు. త్యాగరాజన్ మాట్లాడుతూ.. ఏరియాలోని పీవీ కాలనీ కూనవరం రైల్వేగేట్ చౌరస్తా నుంచి మణుగూరు రైల్వేస్టేషన్ వరకు ప్రధాన రహదారి వెంబడి సింగరేణి సంస్థ ఏర్పాటు చేసినా వీధిలైట్లు వెలగడంలేదన్నారు. దీంతో రైల్వే స్టేషన్‌కు వెళ్లే ప్రయాణికులు, సింగరేణి నిర్వాసిత కొత్తపద్మగూడెం గ్రామస్తుల ఇబ్బందులు పడుతున్నారన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో మణుగూరు ఏరియా బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించినందుకు గాను మణుగూరు ఏరియా ఉద్యోగులందరికీ స్వీట్‌ప్యాకెట్టు, జ్ఞాపికలు అందజేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎండీ.షాబుద్దీన్, సూరపాక రాములు, జయరాజు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-311821-All

CHANGE OF NAME

★I, KOOCHIPUDI SRIKANTH alias KOOCHIPUDI SREEKANTH S/o. SATYANARAYANA R/o. H.No. 15-122 Subhash Nagar Lalithapuram State Bank Of India Line Sudimalla Yellandu Yellandu Bhadradri Kothagudem Telangana 507123 have changed my name to KOOCHIPUDI SRIKANTH.
NT-328120

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616